హైలెవల్ వంతెన పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైలెవల్ వంతెన పూర్తి చేయాలి

- ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- మానేరు వాగుపై వంతెన నిర్మాణ పనుల పరిశీలన

గంభీరావుపేట, డిసెంబర్ 27: గంభీరావుపేట-లింగన్నపేట మధ్య మానేరు వాగుపై హెలెవల్ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. మానేరు వాగుపై ₹10.60 కోట్లతో చేపడుతున్న హైలెవల్ వంతెన పనులను మండల పర్యటనలో భాగంగా బుధవారం రామన్న పరిశీలించారు. నర్మాల ఎగువమానేరు మత్తడి దుంనప్పుడల్లా దిగువన లోలెవల్ వంతెనతో రవాణా వ్యవస్థ స్తంభించి ఇబ్బంది పడుతున్నామన్న ప్రాంత ప్రజల కోరిక మేరకు కేసీఆర్ ప్రభుత్వం ₹10.60కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. హైలెవల్ వంతెన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తే రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని చెప్పారు. కేటీఆర్ వెంట నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ విజయ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

రామన్నను కలిసిన భాస్కరశర్మ

మండల కేంద్రంలో భాస్కరశర్మతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గంభీరావుపేట, డిసెంబర్ 27: మండల కేంద్రంలోని సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు నివాసంలో బుధవారం బాన్సువాడకు చెందిన భాస్కరశర్మ గురూజి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మండల పర్యటనలో భాగంగా గంభీరావుపేటకు విచ్చేసిన కేటీఆర్‌ను కలిసి మాట్లాడారు.

ఆశీర్వదిస్తూ.. పరామర్శిస్తూ..

- సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన
- నూతన వధూవరులను ఆశీర్వదించిన రామన్న
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా

ముస్తాబాద్: అయ్యప్పస్వామి ఆలయంలో వేదపండితుల ఆశీస్సులు తీసుకుంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పర్యటించారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇటీవల పలువురు మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.

– ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/గంభీరావుపేట, డిసెంబర్ 27

● ముస్తాబాద్‌లోని ధర్మశాస్తనగర్‌లో గల అయ్యప్పస్వామి ఆలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ కార్యకర్త ముక్క దేవయ్య-లక్ష్మి దంపతుల కూతురు సంధ్య వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. పోతుగల్‌లో సోషల్ మీడియా వారియర్ దేశెట్టి నానికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్రూం ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఇదే గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త జంగ నాంపెల్లి కుమారుడు జంగ శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ₹2లక్షల చెక్కు అందజేశారు. అలాగే ఈరవేని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. బంధనకల్‌లో సర్పంచ్ గుర్రం వెంకటేశ్వరి భర్త నారాగౌడ్ ఇటీవల మృతి చెందగా, సదరు కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే గ్రామంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీవెంకటస్వామి దంపతుల కుమారుడి వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సహకార సంఘాల చైర్మన్లు అన్నం రాజేందర్ రెడ్డి, తన్నీరు బాపురావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్ణచందర్‌రావు, శ్రీనివాస్‌రావు, వెంకటరమణ, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీటి జితేందర్‌రావు, సర్పంచులు సుమతి, గౌతంరావు, వెంకటేశ్వరి, జనగామ భాగ్యశ్రీ, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఉప సర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, నేతలు నాగరాజు, ఏనుగు వేణు, ఎంపీటీసీలు రాంచంద్రారెడ్డి, కొండని బాలకిషన్ పాల్గొన్నారు.

● గంభీరావుపేటలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పెద్దవేని వెంకటియాదవ్, బీఆర్ఎస్ నేత పాపాగారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ నాగారపు భాగ్య బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. మండల కేంద్రంలో విశ్రాంత ఈవో వజీర్‌అలీ, పాపాగారి లక్ష్మీనారాయణగౌడ్, లింగన్నపేటలో వెంకవ్వ, శ్రీగాధలో బందెల దేవయ్య, గౌరినేని వజ్రవ్వ, తుంగూరి యశోద ఇటీవల మృతి చెందగా, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంభీరావుపేటలో మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ మనుమడు శ్రీరామ్ బర్త్‌డే వేడుకలు, గంధ్యాడపు శృతి వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, సర్పంచులు దొంతినేని చైతన్య, కత్తుల బాబు, ఎంపీటీసీ బిందె రేణుక, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, కొత్తింటి హన్మంతరెడ్డి, ఎర్ర రామాంజగౌడ్, గంధ్యాడపు రాజు, సింగారపు నాగరాజుగౌడ్, జంగంపల్లి శేఖర్‌గౌడ్ లక్కిరెడ్డి లత, పిట్ల శ్రీమతి, తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేటమండలం గొల్లపల్లిలో గురువారం వివాహం చేసుకోనున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యుడు వద్దవెల్లి సాయికృష్ణను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీర్వదించారు. మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక సహకార సంఘ కార్యాలయ భవనాన్ని పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి సందర్శించారు. సర్పంచ్ పాశం సరోజన-దేవారెడ్డి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఇంటికెళ్లారు. మండల కేంద్రంలో రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి-పద్మ దంపతుల కుమారుడు నరేశ్‌రెడ్డి-చందనను ఆశీర్వదించారు. బొప్పాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి-అఖిల దంపతులను ఆశీర్వదించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు బాధితులు రామన్నకు వినతి పత్రాలు ఇవ్వగా, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పెట్రోల్‌బంక్ ప్రారంభోత్సవం

ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన తొమ్మిది మంది దళితబంధు లబ్దిదారులు కలిసి హరిదాస్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్(నయారా)ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రారంభించారు. తమకు అండగా నిలిచిన రామన్నకు రుణపడి ఉంటామని పెట్రోల్ బంక్ నిర్వాహకులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, గీవ్ తెలంగాణ ఫౌండేషన్ ప్రతినిధి కొండూరి సాంకేత్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఎంపీటీసీలు ల్యాగల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పుల మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు అందె సుభాష్, ఎలుసాని మోహన్, కొండాపురం బాల్‌రెడ్డి, పాశం దేవారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, ఎండీ జబ్బార్, కుంబాల మల్లారెడ్డి, సిరికొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో సర్పంచ్ కటకం శ్రీధర్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో సాయికృష్ణను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

ముస్తాబాద్: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు పత్రాన్ని పోతుగల్‌లో కేటీఆర్‌కు చూపుతున్న సోషల్ మీడియా వారియర్ నాని కుటుంబ సభ్యులు

వస్త్ర పరిశ్రమ సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం

- సిబ్బందితో వివరాలు సేకరణ
- అందుబాటులోకి ప్రత్యేక యాప్

టీ-నేతన్న యాప్‌లో నమోదు చేసుకున్న వివరాలను చూపిస్తున్న నేతన్నలు (ఫైల్)

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చేనేత జౌళీ శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యధిక మరమగ్గాలున్న రాష్ట్రం తెలంగాణ. ఈ పరిశ్రమపై ఆధారపడిన నేత కార్మికులకు గత కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలిచింది. పెను సంక్షోభంలో కూరుకుపోయిన పరిశ్రమకు బతుకమ్మ చీరెల ఆర్డర్లతో చేయూతనిచ్చింది. గాడిలోపడిన వస్త్ర పరిశ్రమకు సంబంధించి సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసేందుకు జౌళీశాఖ ప్రత్యేక టీ-నేతన్న యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రత్యేక సిబ్బందితో రాష్ట్రంలోని పరిశ్రమలు, కార్మికులు, మరమగ్గాల వివరాలు సేకరిస్తున్నది.

సమాచారం సేకరించడమే లక్ష్యం..

ఉమ్మడి రాష్ట్రంలో 70వేల మరమగ్గాలు ఉండగా, అందులో తెలంగాణలోనే సుమారు 60వేల మరగ్గాలున్నట్లు అనధికారిక సమాచారం. ఎన్ని మరమగ్గాలు ఉన్నాయి? ఎంత మంది కార్మికులు పని చేస్తున్నారన్న విషయమై ఇద్దమిద్దంగా అధికారిక లెక్కలు చెప్పలేకపోతున్నాయి. గతంలో మరమగ్గాలకు జియోట్యాగింగ్ చేసినప్పటికీ, ఇంకా కొన్ని చోట్ల మిగిలిపోయినట్లు జౌళీశాఖ గుర్తించింది. పక్కాగా లేని లెక్కలతో కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని గమనించింది. వస్త్ర పరిశ్రమకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. నూతనంగా టీ-నేతన్న యాప్‌ను రూపొందించింది. రాష్ట్రంలోని మొత్తం పరిశ్రమ సమగ్ర రూపం, జిల్లాల వారీగా యూనిట్లు, కార్మికులు, అనుబంధ పరిశ్రమలు ఇలా ప్రతి అంశాన్ని యూప్‌లో నిక్షిప్తం చేయనున్నది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ మరమగ్గాలు, చేనేత మగ్గాలున్నాయో వాటి లెక్కలు సేకరిస్తున్నది. అందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించింది. ఈ నెలాఖరులోగా సమగ్ర సమాచారం సేకరించాలని లక్ష్యం నిర్దేశించింది. ఆ దిశగా సిబ్బంది వివరాలు సేకరిస్తున్నది.

టీ-నేతన్న యాప్‌లో వివరాలివే..

టీ-నేతన్న యాప్‌లో ప్రతి జిల్లాలోని వస్త్ర పరిశ్రమకు సంబంధించి సమగ్ర సమాచారం ఉంటుంది. మరమగ్గాల సంఖ్య, పని చేస్తున్న కార్మికుల సంఖ్య, స్థానికులు, స్థానికేతరులు ఎంత మంది ఉన్నారు?. అనుబంధ పరిశ్రమలు డైయింగ్‌లు, సైజింగ్‌లు, వార్పిన్లు, కండెల మిషన్లు, వస్త్ర ఉత్పత్తిదారులు, ఆసాములు వివరాలతోపాటు, త్రిప్పు, నేతన్నకు బీమా, నేతన్నకు చేయూత వంటి పథకాలు పొందుతున్న వారి సంఖ్య కూడా యాప్‌లో నిక్షిప్తం చేయనున్నారు. ప్రతి మరమగ్గాల యూనిట్‌కు వెళ్లి సిబ్బంది అందులో పనిచేసే కార్మికుడి పేరు, చిరునామా నమోదు చేయనున్నారు. యాప్‌లో నమోదు కాగానే కార్మికుడి ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. దాని ద్వారా ఆధార్‌కార్డు, ఐడీ నంబర్ నమోదు చేస్తారు. ఇలా ప్రతి ఒక్క కార్మికుడి పేరు నమోదు చేస్తారు. యాప్ ద్వారా రాష్ట్రంలోని మరమగ్గాలు, సైజింగ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు, మొత్తం వివరాలు తెలుసుకోవచ్చు. ఏ జిల్లాలో ఎలాం టి వస్త్రాలు తయారు అవుతున్నాయన్నది యాప్‌లో పొందుపరుస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో 60వేల మరమగ్గాలుండగా అందులో ఒక సిరిసిల్లలోనే మరమగ్గాలు 31,358 ఉన్నాయి. అందులో మాక్స్ సంఘాలు 137, ఎస్ఎస్ఐ యూనిట్లు 125, మరమగ్గాల కార్మికులు 3,220, ఆసాములు 2214, అనుబంధ పరిశ్రమల కార్మికులు 2,138, అంతర్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు 800, రోజు ఉత్పత్తి అవుతున్న వస్త్రాలు మీటర్లలో 31.20లక్షలు కాగా, చేనేత మగ్గాలు 103, అందులో పనిచేసే చేనేత కార్మికులు 74 మంది ఉన్నారు. వీరికి గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేతన్నకు బీమా, త్రిప్పు (పొదుపు), నేతన్నకు చేయూత (యారన్ సబ్సిడీ), ఆసరా పింఛన్లు అందుతున్నాయి. ఇవన్నీ పొందాలంటే ప్రతి కార్మికుడు టీ-నేతన్న యాప్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి. భవిష్యత్తులో ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాన్ని పొందాలంటే యాప్‌లో నమోదైన వారు మాత్రమే అర్హులై ఉంటారు. అందుకే లెక్క పక్కాగా ఉండేలా చేనేత జౌళీశాఖ టీ-నేతన్న యాప్‌కు రూపకల్పన చేసింది. సమయం కొంత ఆలస్యమైనా సమగ్ర సమాచారం ఉండాలే చర్యలు తీసుకుంటున్నది. ఈ నెలాఖరులోనే కాకుండా గడువు పొడిగించే అవకాశం ఉంది.

టీ-యాప్‌లో సమగ్ర సమాచారం

వస్త్ర పరిశ్రమకు సంబంధించి సమగ్ర సమాచారం అధికారికంగా ఉండాలని జౌళీశాఖ నేతృత్వంలో టీ-నేతన్న యాప్‌ను రూపొందించాం. ఇప్పటి వరకు రాష్ట్రంలోని మరమగ్గాలకు జియో ట్యాగ్ చేశాం. మరమగ్గాలతో పాటు చేనేత మగ్గాలు, వాటికున్న అనుబంధ పరిశ్రమలు, కార్మికులు, స్థానికులు, స్థానికేతురుల సంఖ్య సేకరిస్తున్నం. టీ-నేతన్న యాప్ ద్వారా ప్రతి జిల్లాలో ఉన్న వస్త్ర పరిశ్రమ వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు పొందాలంటే యాప్‌లో చేరడం తప్పనిసరి. టీ-నేతన్న యాప్ ఎంతగానో దోహదపడుతుంది. పరిశ్రమలో ఏ వస్త్రాలు తయారు చేస్తారో ఆ వివరాలన్నీ నిక్షిప్తంగా ఉంటాయి. సిబ్బంది వివరాలు సేకరిస్తున్నరు.

– మిట్టకోల సాగర్,
జిల్లా చేనేత జౌళీశాఖ అధికారి

నేటి నుంచి గ్రామసభలు

కోనరావుపేట, డిసెంబర్27: ఆరు గ్యారెంటీల అమలు కోసం గురువారం నుంచి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు. 28న గొల్లపల్లి, కొలనూర్, బావుసాయిపేట, గోవిందరావుపేటతండా, 29న ధర్మారం, మర్తనపేట, వట్టిమల్ల, గొల్లపల్లి, 30న మంగళ్లపల్లి, సుద్దాల, కమ్మరిపేటతండా, మరిమడ్ల, జనవరి 2న పల్లిమక్త, కనగర్తి, అజ్మీరాతండా, నిమ్మపల్లి, 3న మామిడిపల్లి, నిజామాబాద్, భూక్యారెడ్డితండా, ఊరుతండా, 4న కొండాపూర్, వెంకట్రావుపేట, ఏగ్లాస్‌పూర్, కోనరావుపేట, 5న నాగారం, రామన్నపేట, మల్కపేట, శివంగాళపల్లి గ్రామాల్లో గ్రామ సభల ద్వారా అర్జీలను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇబ్బందులుండొద్దు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 27: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అర్జీదారులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మచ్చ గీత అధికారులకు సూచించారు. బుధవారం రాజన్నపేటలో ప్రజాపాలన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఇక్కడ సర్పంచ్ ముక్క శంకర్, ఎంపీవో వజీర్ అహ్మద్, కార్యదర్శి రవి ఉన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

మానాల పాఠశాలలో మట్లాడుతున్న వేములవాడ సబ్ కోర్టు న్యాయమూర్తి రవీందర్

రుద్రంగి, డిసెంబర్ 27: ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించమే లక్ష్యమని వేములవాడ సబ్ కోర్టు న్యాయమూర్తి సత్తు రవీందర్ పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మానాలలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సుచిరిత, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, గంగరాజు, రాజూరి రమేశ్, డీ హబ్ కార్యదర్శి త్రివేణి, సఖీ లీగల్ ప్రతినిధి అంజలి, లోక్ అదాలత్ సభ్యుడు రామరాజు, లీగల్ ఎయిడ్ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి పర్యటన

ఇల్లంతకుంట, డిసెంబర్ 27: మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ మొదటిసారిగా మండలంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ఉదయం 8గంటలకు కేవన్నపల్లి గ్రామ శివారులో నిర్వహించే స్వాగత కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయంతం చేయాలని రాఘవరెడ్డి కోరారు.

అసెంబ్లీ ఎన్నికల తుది ఖర్చుల సమర్పణపై శిక్షణ

కలెక్టరేట్, డిసెంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల తుది ఖర్చుల సమర్పణపై సిరిసిల్ల, వేములవాడ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ ప్రత్యేకాధికారి స్వప్న మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత రోజు నుంచి 30రోజుల్లోగా అభ్యర్థులు తుది ఖర్చుల వివరాలు అప్పగించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ అభ్యర్థులు వివరాలు సమర్పించకపోతే తదుపరి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారన్నారు. వేములవాడ నుంచి 15మంది అభ్యర్థులు, సిరిసిల్ల నుంచి 15మంది అభ్యర్థులు మొత్తం 30మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. జనవరి 2న అభ్యర్థులు షెడ్యూల్‌తో పాటు మూడు సెట్ల బిల్లులు క్యాండిడేట్స్ సంతకంతో సమర్పించాలని సూచించారు. ఇందుకు గానూ ఈ నెల 29న కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా ఎన్నికల అదికారి, వ్యయ పరిశీలకుల సమక్షంలో అభ్యర్థుల అకౌంట్ల రికన్సిలేషన్ నిర్వహించను న్నట్లు ఎన్నికల వ్యయ ప్రత్యేకాధికారి తెలిపారు.

దత్తాత్రేయ ఉత్సవాలకు హాజరైన వినోద్‌కుమార్

ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, నాయకులు

బోయినపల్లి, డిసెంబర్ 27: వరదవెల్లిలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బుధవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, బీఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వదించి దత్తాత్రేయ స్వామి చిత్రపటంతోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ వైస్ఎంపీపీ నాగయ్య, సర్పంచ్ లత, ఎంపీటీసీ రాజేశ్వరి, ఉమ్మడి జిల్లా నేత చెన్నాడి అమిత్‌కుమార్ ఉన్నారు.

ఎంపీటీసీకి పరామర్శ

వేములవాడ రూరల్, డిసెంబర్ 27: వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ ఎంపీటీసీ రంగు వెంకటేశ్‌గౌడ్ తండ్రి నారాయణగౌడ్ ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణగౌడ్ మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు నారాయణగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు పొన్నం సత్యం, రమణారెడ్డి, పరశురాములు ఉన్నారు.

ఎంపీటీసీని పరామర్శిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

చెత్తను తొలగించకుండా నిర్మాణాలు!

- ఆర్‌అండ్‌బీ శాఖ పనులను అడ్డుకున్న మున్సిపల్ అధికారులు
- సామగ్రి కార్యాలయానికి తరలింపు

కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో మురుగు కాలువపై వేస్తున్న పై కప్పులను తొలగించి సామగ్రిని వాహనంలో తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

వేములవాడ, డిసెంబర్ 27: పట్టణంలోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకుండా వాటిపై ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పైకప్పు పనులను మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... వీటీడీఏ నిధులు రూ.ఐదు కోట్లతో కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో రోడ్లు భవనాలశాఖ అభివృద్ధి పనులు చేపట్టింది. కోరుట్ల బస్టాండ్ నుంచి మల్లారం రహదారి, భీమేశ్వర గార్డెన్ వరకు ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించి, పాదాచారుల కోసం నడక రహదారులను ఏర్పాటు చేస్తున్నది. కాగా నిర్మాణం సమయంలో కాలువలో చెత్తాచెదారం నిండిపోయింది. అయితే సదరు గుత్తేదారు చెత్తను తొలిగించకుండానే మురుగు కాలువను పైకప్పులతో మూసివేస్తున్నారు. కాగా మున్సిపల్ అధికారులు పనులను పరిశీలించి నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తను తొలిగించకుండానే పైకప్పు వేస్తే మురుగు నీరు ఎలా వెళ్తుందని ప్రశ్నించారు. పనులను అడ్డుకొని సామగ్రిని కార్యాలయానికి తరలించారు. చెత్తను తొలగించిన తర్వాతే పైకప్పు వేయాలన్నారు. కాగా శాఖల మధ్య సమన్వయ లోపం, గుత్తేదారుల పనుల జాప్యంతో ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తున్నది. అలాగే గుత్తేదారులు కూడా వ్యాపారుల నుంచి నగదు వసూలు చేయడంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజోత్సవం

ముస్తాబాద్, డిసెంబర్ 27: మండల కేంద్రంలోని ధర్మశాస్తనగర్‌లో గల హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం శాంతి స్వరూపులు రాజుగురుస్వామి, భ్రమ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూద్రి ఆధ్వ ర్యంలో మహా మండల పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఈ ప్రాంత మంతా అయ్యప్పనామస్మరణలతో మార్మోగింది. అనంతరం భక్తులకు ఎంపీపీ జనగామ శరత్‌రావు దంపతులు అన్నదానం చేశారు. ఇక్కడ ఉపసర్పంచ్ రవీందర్‌గౌడ్